కాంగ్రెస్ కార్యకర్తలు తరలిరండి : చేవూరు

ప్రజాశక్తి-నెల్లూరు విజయవాడలో ఆదివారం జరగనున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల పదవి బాధ్యతలు స్వీకరణోత్సవ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మండల అధ్యక్షులతోపాటు అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు , కాంగ్రెస్ పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో తరలి వెళ్లాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆదివారం విజయవాడలోని " ఆహ్వానం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేయబడ్డ పదవి బాధ్యతల స్వీకారోత్సవానికి అన్ని నియోజకర్గ ఇన్‌ఛార్జులు, మండలాధ్యక్షులతో పాటు అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

చేవూరు దేవకుమార్‌రెడ్డి

అంగన్ వాడీలపై

పోలీసుల ప్రతాపం

రాస్తారోకో చేస్తున్న అంగన్‌వాడీలు, సిఐటియు నాయకులు

- ◆రాస్తారోకోలో అరెస్టులు..తోపులాట
- ◆మహిళలపై దురుసుగా వ్యవహరించిన మగ పోలీసులు
- ◆ ఆస్పత్రిపాలైన నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని 40 రోజులుగా చేస్తోన్న నిరవధిక సమ్మెకు మద్దతుగా కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు నెల్లూరు నగరంలో రాస్తారోకో నిర్వహించారు. శనివారం నెల్లూరు నగరంలోని గాంధీబొమ్మ సెంటర్ సమీపంలోని స్వతంత్ర పార్కు ప్రాంతం నుంచి విఆర్‌సి సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించి రాస్తారోకో నిర్వహించారు. కార్మిక, ప్రజా సంఘాలు, ఆంగన్‌వాడీలు శాంతియుతంగా రాస్తారోకో నిర్వహిస్తున్నప్పటికీ పోలీసులు ఆ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు కుట్రపూరితంగా వ్యవహరిం చారు. ఈ క్రమంలో పోలీసులు సిఐటియు నాయకులను అరెస్టు చేయడానికి ప్రయత్నించారు, అందులో భాగంగా పోలీసు వాహనంలో నాయ కులను ఎక్కించారు. సిఐటియు నాయకులను అరెస్టు చేసి వాహనం ఎక్కిస్తుండటాన్ని గుర్తించిన అంగన్‌వాడీలు పోలీసు చర్యలను అడ్డుకున్నారు. ఈ సమయంలో పోలీసులు మహిళల మధ్య తీవ్ర తోపులాటలు చోటు చేసుకున్నాయి. అంగన్‌వాడీల చర్యలను అడ్డుకునేందుకు మహిళా పోలీసుల సహాయం తీసుకోవాల్సిన మగ పోలీసులు అటువంటి చర్యలకు పాల్పడకుండా అంగన్వాడీ మహిళలని దౌర్జన్యంగా రోడ్డుపై నెట్టి వేశారు. మరి కొంత మందిని పోలీసులు తమ బూటు కాళ్లతో తొక్కి మరీ చేతులతో పిడిగుద్దులు గుద్దుతూ ఎర్రటి ఎండలో రహదారిపై ఈడ్చుకుంటూ పోయి పోలీసు వాహనంలో మూటలు విసిరివేసినట్టుగా ఎత్తివేశారు. సిఐటియు నాయకులను పోలీసు వాహనంలోకి ఎక్కించడాన్ని గుర్తించిన అంగన్ వాడీలు పోలీస్ వ్యాన్‌కి మహిళలు అడ్డంగా బైఠాయించి నాయకులను పోలీసు స్టేషన్ తీసుకువెళ్లనీయమని అడ్డుకున్నారు. ఒకటిన్నర గంట సేపు ఉద్రిక్త పరిస్థితులు విఆర్‌సి సెంటర్లో నెలకొన్నాయి. పోలీసులకు, నాయకులకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు మధ్య జరిగిన తోపులాటల్లో పలువురు అంగన్‌వాడీలకు, సిఐటియు నాయకులకు గాయాలయ్యాయి. అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్త ఎస్.వాణీకి ఎడమ చేతి బొటనవేలు విరిగింది. నారాయణరెడ్డి పేట సెక్టార్ పరిధిలోని డి.మునిలక్ష్మి అధిక రక్తపోటుకు గురై తీవ్ర అస్వస్థతకు గురైంది. మరో కార్యకర్త కె.పావని, రంగనాయకులపేట సెక్టార్ పరిధిలోని ఎస్‌కె శిలారమ్మ, అంబా పురం సెక్టార్ పరిధిలోని ఎస్ రత్న మ్మలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అదే విధంగా సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు టి.వి.వి ప్రసాద్, కె. అజయ్‌కుమార్‌లు పోలీసు చర్యలను ప్రతిఘటించి స్పృహతప్పి పడిపోయారు. గాయపడిన కార్యకర్తలు, నాయకులు గాంధీబొమ్మ సమీపంలో ప్రయివేటు ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతున్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్ కుమార్, సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, ఐఎఫ్‌టియు నాయకులు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో 40 రోజుల నుంచి అంగన్‌వాడీ మహిళలు చేస్తుంటే జగన్ మొండిగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించుకుంటున్నట్లు జగన్ వ్యవహరి స్తున్నాడన్నారు. తక్షణమే అంగన్‌వాడీ కార్మికుల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, రూరల్ అధ్యక్ష కార్యదర్శులు కొండా ప్రసాద్, కిన్నెర కుమార్, ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌బీ, అధ్యక్ష, కార్యదర్శులు, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్య దర్శులు సుజాతమ్మ, రెహానా బేగం పాల్గొన్నారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సిఐటియు నాయకులు టివివి ప్రసాద్

అంగన్‌వాడీలపై విరుచకపడుతున్న పోలీసులు

కందుకూరులో సబ్ కలెక్టర్ విద్యాధరితో చర్చిస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : త్వరలో రాబోయే అసెంబ్లీ ,పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని కలెక్టర్ ఎం .హరి నారాయణన్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం కందుకూరు నియోజ కవర్గానికి సంబంధించి ఈవిఎంలను భద్రపరచడం ,ఈవిఎం ర్యాండమైజేషన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం కోసం టి ఆర్ ఆర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో భవనాలను కలెక్టర్ పరిశీలించారు .నిబంధనలకు అను గుణంగా కళాశాలలో అనువుగా ఉండే గదులను ఈ వి ఎం ల కోసం ఎంపిక చేసుకుని వినియోగించు కోవాలన్నారు. నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాలుగా వినియోగించే పాఠశాలలు, ప్రభుత్వ కార్యా లయాలలో అన్ని మౌలిక సదుపాయాలు లేని చోట తాగునీరు, టాయిలెట్, విద్యుత్, లైట్లు, ఫ్యాన్లు, ర్యాంపులు 31వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : త్వరలో జరిగే అసెంబ్లీ ,పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం కందు కూరు నియోజ కవర్గానికి సంబంధించి ఈవిఎంలను భద్రపరచడం ,ఈవిఎం ర్యాండమైజేషన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం కోసం టి ఆర్ ఆర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో భవనాలను కలెక్టర్ హరి నారాయణన్ పరిశీలించారు. నిబంధనలకు అనుగుణంగా కళాశాలలో అనువుగా ఉండే గదులను ఈ వి ఎం ల కోసం ఎంపిక చేసుకుని వినియోగించు కోవాలన్నారు. సబ్ కలెక్టర్ విద్యాధరి, బ్రహ్మయ్య, మున్సిపల్ కమిషనర్ మనోహర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. రాళ్లపాడు రిజర్వాయర్ కింద రాళ్లపాడు, సాయి పేట తదితర గ్రామాలలో ఆరుతడి పంటల కు మీరు విడుదల చేయాలని వరికూటి కష్టారెడ్డి తో పాటు మరికొందరు రైతులు సబ్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హరి నారాయణన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎంఎల్ఎ మానుగుంట మహిధర్ రెడ్డి నియోజకవర్గంలోని సమస్యలపై అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ తో సబ్ కలెక్టర్ కార్యాలయంలో చర్చించారు.

కర్రా పోలయ్య సేవలు మరువలేనివి : సిపిఎం

ప్రజాశక్తి -నెల్లూరు : దగదర్తి మండలం సిపిఎం సీనియర్ నాయకుడు కర్రా పోలయ్య సేవలు మరువలేనవని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. కర్రా పోలయ్య అనారోగ్యంతో మద్రాసులోని ప్రముఖ వైద్యశాలలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందారు. పోలయ్య మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు సిపిఎం జిల్లా కమిటీ ప్రగాఢ సానుభూతి తెలిపారు.పోలయ్య స్వగ్రామంలో (అల్లూరు రోడ్డు, అనంతవరం పంచాయితీ పరిధిలోని లయన్స్‌నగర్) నేటి ఉదయం 11 గంటలకు అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : గుడ్లూరు మండలం ఏలూరుపాడు ఎస్‌సి కాలనీకి చెందిన వారు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో శనివారం పసుపు కండువాలు కప్పుకున్నారు. గత ఎన్నికల్లో వైసిపికి మద్దతు తెలిపిన ఈ కాలనీలో ప్రస్తుతం పసుపు జెండాలు రెపరెపలాడుతున్నాయి. పొనుగోటి బ్రహ్మయ్య, పొనుగోటి చిన్న బ్రహ్మయ్య, పొనుగోటి శివకుమార్, దన్యాసి మురళి, స్వర్ణ బ్రహ్మయ్య, యద్దల నాగరాజు, యద్దల వినయ్, బొజ్జ సురేష్ కుమార్, బొజ్జ మస్తాన్, స్వర్ణ కొండయ్య, జంగాల మాలకొండయ్య, బొజ్జ యేసురత్నం, పొనుగోటి చెన్నమ్మ, యద్దల కొండయ్య, ధన్యాసి కష్ణవేణి, రవణమ్మ, ఎస్ కొండయ్య, యద్దల వెంకటరమణ, స్వర్ణ మాల్యాద్రి, పొంతగాని ప్రవీణ్ కుమార్, గంట రమణయ్య, బోల్లపల్లి శ్రీవాణి, చౌటూరి అగ్గియ్య, దన్యాసి కొండయ్య, యద్దల మాలకొండయ్య, స్వర్ణ మాల్యాద్రి టిడిపిలో చేరారు. వైసిపి ప్రభుత్వంపై స్థానిక ఎమ్మెల్యే మీద అసంతప్తితో ఇప్పటికే వందల కుటుంబాలు టిడిపి వైపు అడుగులు వేశాయి. ప్రజల్లో వస్తున్న స్పష్టమైన మార్పుకు ఇదే సంకేతం. రాబోయే రోజుల్లో చేరికలు భారీగా ఉంటాయని నాగేశ్వరరావు తెలిపారు. గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిమ్మకాయల రమణయ్య, గద్దగుంట శ్రీనివాసులు, గద్దగుంట రామకష్ణ, మాలకొండయ్య, పొట్టేళ్ల మురళి, మద్దసాని శ్రీనివాసులు, చిత్తూరి మల్లికార్జున, పోలుగంగు కష్ణ, పత్రే రామారావు, ఆవుల శ్రీనివాసులు, షేక్ రఫీ, యర్రంశెట్టి వెంకటేశ్వర్లు ఉన్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు :బౌద్ధ తాత్విక ధోరణితో సమాజం చైతన్యం కావాలి అని తన రచనలు సాగిస్తున్న బొర్రా గోవర్ధన్ రచించిన చితాగ్ని, కాకలు తీరిన యోధుడు, చల్లారిన లావా పుస్తకాలు ఆవిష్కరణ సభ జాషువా సాహిత్య సాంస్కతిక సంస్థ, దమ్మ చక్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగనుంది. ఈనెల 21ఆదివారం సాయంత్రం 5 గంటలకు కందుకూరు బుద్ధ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం వద్ద జరగనుంది. ఈ సభలో 100 పుస్తకాలు పైగా పుస్తకాలు రచించిన బొర్రా గోవర్ధన్ కు జాషువా సాహిత్య సాంస్కతిక సంస్థ దమ్మ చక్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సన్మాన కార్యక్రమంలో శతాధిక గ్రంథకర్త అని బిరుదును ప్రదానం చేయనున్నారు. బుద్ధ భూమి మాసపత్రిక వర్కింగ్ ఎడిటర్ గోలి సీతారామయ్య, ఒంగోలు బుద్ధ విహార అధ్యక్షుడు డాక్టర్ మర్రి ధనుంజయ, అల్లు వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్లా, గేరాచిరంజీవి, ఇమ్మడి శెట్టి వెంకట శేషయ్య, అలంకార విజయకుమార్, పోకూరి కోటయ్య పాల్గొన్నారు.



పట్టలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : పొగాకు బోర్డువేలం కేంద్రాల పరిధిలో ఉన్న రైతులకు 20 యూనిట్లకు పట్టలు పంపిణీ చేస్తున్నారు. బ్యారన్ కు 36 క్వింటాళ్ల కొనుగోళ్లకు అనుమతిచ్చారు. ప్రస్తుతం 20 నుంచి 30 యూనిట్లు వరకు కేంద్రాల పరిధిలో రైతులకు బోర్డు సిబ్బంది అందజేస్తున్నారు. కొత్త, పాత పట్టాలను వేలం కేంద్రాలకు పంపిణీ చేస్తూ ఉంటారు. ఈ సంవత్సరం ప్రస్తుతానికి కొత్త పట్టలు మాత్రమే వచ్చాయి. ఈ నేపథ్యంలో రైతులకు బోర్డు సిబ్బంది ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు పట్టల పంపిణీ విషయంలో పలుచోట్ల వాదోప వాదాలు జరుగుతున్నాయి. బోర్డు ఉన్నతా ధికారులు, పొగాకు బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్ జోక్యం చేసుకొని రైతులకు అవసరమైన మేరకు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రైతు విభాగం కార్యదర్శి కూరపాటి రాఘవరెడ్డి, కూరపాటి శ్రీనివాసరెడ్డి, తదితరులు కోరుతున్నారు.

అంగన్‌వాడీలపై పోలీసుల చర్యలు అమానుషం : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు : అంగన్‌వాడీల నిరసన దీక్షలు 40 రోజులకు చేరుకున్న నేపథ్యంలో కార్మిక, ప్రజా సంఘాలు, అంగన్‌వాడీలు రాస్తారోకో చేస్తున్న సమయంలో పోలీసులు వ్యవహరించిన తీరు దారుణమని, పోలీసుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రతిపక్ష హోదాలో వైసిపి తమకు చేసిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న నిరసన దీక్షలు 40వ రోజుకు చేరిందన్నారు. ఈ దీక్షలకు కార్మిక , ప్రజా సంఘాలు సంఘీభావం తెలియజేస్తూ రాస్తారోకో చేపట్టాయన్నారు. ఈ క్రమంలో పోలీసులు వ్యవహరించిన తీరు అమానుషమన్నారు. విఆర్‌సి సెంటర్‌లో శాంతియుతంగా రాస్తారోకో చేస్తున్న సిఐటియు, ప్రజా సంఘాల నాయకులపై, అంగన్‌వాడీ కార్యకర్తలపై లాఠీచార్జీలకు పాల్పడటం దారుణమన్నారు. పోలీసుల చర్యతో అంగన్‌వాడీ కార్యకర్తలు, సిఐటియు నాయకులు తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలైయ్యారన్నారు.ఇద్దరు అంగన్‌వాడీల ఆరోగ్య పరిస్థితి ప్రమాదకరంగా ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన మొండి వైఖరి విడనాడి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులతో చర్చలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇంకా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్‌రావు మాట్లాడారు. పోలీసు చర్యలను ఖండిస్తూ డివైఎఫ్ఐ నాయకులు ఎం.వి.రమణ, బి.నరసింహ,, ఐద్వా సంఘం నాయకులు షేక్ మస్తాన్‌బీ, కె.పద్మ తదితరులు వేర్వేరు ప్రకటనలో పేర్కొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

సిఐటియు నాయకుల పరామర్శ

రాస్తారోకో సందర్భంగా గాయపడ్డ అంగన్‌వాడీ కార్యకర్తలు, సిఐటియు నాయకులు నగరంలోని ప్రముఖ వైద్యశాలలో చికిత్సలు పొందుతున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహనరావు, రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, నాయకలు అల్లాడి గోపాల్, జి.నాగేశ్వరరావు, కత్తి శ్రీనివాసులు, కొండా ప్రసాదు, గోగుల శ్రీనివాసులు, గడ్డం అంకయ్య, ఆటో యూనియన్‌నాయకులు రాజా,సురేష్, ఐద్వా సంఘం నాయకులు షేక్ మస్తాన్‌బీ, రెహెనాబేగం, సుజాతమ్మ, పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు హుటాహుటిన వైద్యశాలకు చేరుకున్నారు. చికిత్సలు పొందుతున్న వారినీ పరామర్శించారు.

'దామచర్ల'కు జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు : టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు పుట్టినరోజు సందర్భంగా ఆ పార్టీ నాయకులు కోటపాటి జనార్ధన్ రావు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

దామచర్లకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

'ఇంటూరి' శుభాకాంక్షలు

ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ గారికి పుట్టినరోజు వేడుకలు శనివారం ఒంగోలులో జరిగాయజ.శుభాకాంక్షలు తెలియజేసిన కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు జనార్ధన్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈయనతో పాటు కందుకూరు టిడిపి నాయకులు ఉన్నారు.

బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు వాసవి క్లబ్ లెజెండ్స్ 2024 ప్రెసిడెంట్‌గా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా ఇన్నమూరు శ్రీను, కోశాధికారిగా చీదెండ్ల కష్ణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. వనితా క్లబ్ ప్రెసిడెంట్‌గా నటరాజకుమారి, ప్రధాన కార్యదర్శిగా నారాయణ సుకన్య నియ మితులయ్యారు. వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ ఇన్‌ఛార్జి గుర్రం మంజుల కుమారి, జోన్ ఛైర్మన్ కోట వెంకటేశ్వర్లు నూతన కార్యవర్గానికి బాధ్యతలు అప్పగించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వాసవి సత్ర సముదాయాల మీడియా ఛైర్మన్ చక్కా వెంకట కేశవరావు వాసవి క్లబ్ లెజెండ్స్ పి ఎస్ టి లను ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లా డుతూ నిరంతరం సేవా కార్యక్రమాల్లో ఉండే రవ్వా శ్రీనివాసులు టీం వాసవి క్లబ్ లెజెండ్స్ బాధ్యతలు స్వీకరించడం వల్ల సేవా కార్యక్రమాలు చాలా చక్కగా జరుగు తాయని అన్నారు. కందుకూరు వాసవి క్లబ్ లెజెండ్స్‌కు మంచి పేరు తీసుకుని వస్తారని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు గుర్రం అల్లూరయ్య, ప్రసాద్ ఉన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల ఆందోళన

ఉలవపాడులో..

ఉలవపాడు : ఉలవపాడు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల ఆందోళన 40వ రోజుకు చేరింది. ఆందోళన అనంతరం వినాయకుడి వద్ద రాస్తారోకో నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు లీడర్ సిహెచ్ ఇంద్రావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను బెదిరించడం తొలగిస్తామని హెచ్చరికలు చేయడం సరైనది కాదని వెంటనే బెదిరింపు విడనాడాలని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం మంచిదే. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయ సాధన కోసం కషి చేయకుండా ఉపయోగం ఏమిటి. ఒకపక్క జోల పాడుతూ రెండో పక్క తొడ పాశం పెడతా ఉంటే ఏమిటి అర్థం. అంగన్వాడిలలో దళితులు గిరిజనులు వేలాది మంది ఉన్నారు . ఆకలితో అలమటిస్తూ అన్నము రామచంద్ర అని ఆవేదన చెందుతుంటే వారి సమస్య పరిష్కరించకుండా విగ్రహాలు ఆవిష్కరణ చేయడం, ఆయనను అవమానించడం తప్ప మరొకటి కాదని అన్నారు. 40 రోజుల నుంచి సమ్మె చేస్తూ ఉంటే ముఖ్యమంత్రి ఒక్కరోజు కూడా మాట్లాడకపోవడం ఎంతవరకు న్యాయమని వారు అన్నారు. ప్రభుత్వం ప్రాంతాలకు పట్టింపులకు పోకుండా అంగన్వాడీల న్యాయమైన వేతనం పెంపు సమస్యను పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు లేకుంటే అంగన్వాడీలు రాష్ట్ర ప్రజానీకం తగిన గుణపాఠం చెబుతారని నాయకులు హెచ్చరిక చేశారు. సెక్టార్ లీడర్లు ఎం పద్మ ప్రసన్న కత్తి బుజ్జమ్మ లక్ష్మి శ్రీదేవి రమణ గీత జ్యోతి ధనలక్ష్మి శేషమ్మ నాగమణి, కమల, సుస్మిత, పొలమ్మ, శారద, మార్తమ్మ పాల్గొన్నారు.

కందుకూరు :కందుకూరు అంగన్‌వాడీ ప్రాజెక్టు వద్ద ముట్టడి కార్యక్రమం జరిగింది అనంతరపోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు ప్రదర్శన రాస్తారోకో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలను తొలగిస్తామని భయభ్రాంతులను చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని తక్షణమే అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం నాయకులు ముప్పరాజు కోటయ్య , సిఐటియు నాయకులు ఎస్ఏ గౌస్, జి వి బి కుమార్ , డి రామ్మూర్తి, ఎస్ పవన్ కుమార్, అంగన్వాడి ప్రాజెక్టు కమిటీ నాయకులు రాజేశ్వరి, రహమతున్నీసా ,సరస్వతి, కేశవ కుమారి, శంషాద్ పాల్గొన్నారు.

సిఐటియు ఖండన

ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలో ఉన్న అధికారులు అంగన్‌వాడీలు 20వ తేదీన ఐదు గంటల లోపు విధుల్లో చేరకపోతే నోటీసులు ఇస్తామని బెదిరించడం సరికాదని సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు జి విబి కుమార్ ఖండించారు. ఈ మేరకు వారు ఓ ప్రకటనలో ఖండించారు.ఇప్పటికైనా అధికారులు బెదిరింపు ధోరణిని విడనాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.



కందుకూరులో..

పేదలకు ఆహారం పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : తటవర్తి సీతారామయ్య మనవడు తటవర్తి హేమంత్ పుట్టినరోజు సందర్భంగా విప్పగుంట రోడ్డులో ఉన్న పేదలకు, సంచార జాతుల వారికి శనివారం ఆహారం పంపిణీ చేశారు. వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేయడం, వారి ఆకలి తీర్చడం ఒక మంచి కార్యక్రమం అని అన్నారు. ఇలా మన ఇళ్లల్లో శుభకార్యాలు జరిగేటప్పుడు పేదవారి పేదవారి సేవ చేయడం దైవ సేవతో సమానమని అన్నారు. వాసవి క్లబ్ ప్రెసిడెంట్ రవ్వా శ్రీనివాసులు, సెక్రెటరీ ఇన్నమూరి శీను, ట్రెజరర్ చీదెండ్ల కష్ణ, హేమంత్ కుటుంబ సభ్యులు, చీదెండ్ల హరి ఉన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని దివి లింగయ్య నాయుడు ఇంటి ప్రాంతం, కోటారెడ్డి నగర్‌లో లైన్ వర్క్ జరుతునందన 11 కెవి విఐపి ఫీడర్‌లో ఈనెల 21 ఉదయం 09:30 నుంచి సాయంత్రం 04:00 వరకు సరఫరా నిలుపుదల చేయనున్నట్లు అసిస్టెంట్ ఇంజనీర్ టీవి నరసింహం తెలిపారు. తూర్పు వడ్డే పాలెం, తూర్పు కమ్మ పాలెం, తూర్పు శాలిపాలెం, రాళ్ళ వీధి, మారెమ్మ మిట్ట, దివి లింగయ్య నాయుడు ఇంటి ప్రాంతములో, కోటరెడ్డి నగర్, క్లబ్ రోడ్, ఆది ఆంధ్ర కాలనీ,ప్రాంత ప్రజలు సహకరించాలని కోరారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : ఫోన్‌లో మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపే వాహనదారులపై తప్పనిసరిగా కేసులు నమోదు చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అవసరమైన సత్వర చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఆర్ కూర్మనాథ్ తెలిపారు. శనివారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని కలెక్టరేట్‌లోని యస్.ఆర్.శంకరన్ హాలులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కుటుంబంలో ఏ వ్యక్తి అయినా ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలు చిన్నాభిన్నమవుతాయని, వాహనాలను నడిపేట ప్పుడు తగిన జాగ్రత్తలను పాటిస్తూ తమ ప్రాణాలకు ప్రమాదం సంభవించకుండా చూసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా తాగి వాహనాలను నడపడం ప్రమాదకరమని, హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని, డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని తెలిపారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతీయ భద్రత అధికారులు, పోలీసులు సమన్వయంతో పని చేసి వారి, విధి నిర్వహణలో అలక్ష్యం వహించరాదన్నారు. భారతదేశంలో ప్రమాదాల బారినపడి మరణించే వారి సంఖ్య ప్రతి సంవత్సరం ఎక్కువగా నమోదు అవుతుండడంతో, ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం, నేషనల్ హైవే అథా రిటీ వారు రోడ్డు భద్రతా వారోత్సవాలను రోడ్డు మాసోత్సవాలుగా మార్చి, ప్రజలలో అవగాహన పెంపొందిం చాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. జనవరి 20వ తేదీ నుండి ఫిబ్రవరి 19 వరకు నెలరోజులపాటు ప్రజల్లో, విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు రహదారి భద్రత శాఖ ద్వారా చర్యలు చేపడతారన్నారు. జిల్లా ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ చందర్ మాట్లాడుతూ, ఈ నెలరోజులపాటు లారీ డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు, వాహనాలను నడపడంలో అవగాహన పెంపొందిస్తామన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో ని విద్యార్థులకు వాహనాలను నడపడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంపొందించడంతోపాటు, వివిధ రకాలైన వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో వాహన ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తమ శాఖ ద్వారా కషి చేస్తామని ఆయన తెలిపారు, తొలుత జాతీయ రహదారి మసోత్సవాల్లో భాగంగా వివిధ కరపత్రాలను, పోస్టర్లను, బ్యానర్లను జాయింట్ కలెక్టర్, అధికారులు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి. ఏవిఆర్పిబి ప్రసాద్, డిఎస్పీఅబ్దుల్ సుభాన్, సిటీ ప్లానింగ్ అధికారి దేవి కుమారి , ఇన్చార్జ్ ఆర్టిఓ మురళి, ఆర్టీసి ఆర్ఎం శేషయ్య, డిఐఓసి సురేష్ బాబు ఎన్ హెచ్ఎఐ అధికారి సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న జెసి కూర్మనాథ్, అధికారులు

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

యాత్ర జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ప్రతి మండలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పాలనను మరోమారు ప్రజలందరికీ గుర్తు చేసేందుకు, అభివృద్ధి పనులను ప్రారంభోత్సవాలను నిర్వహించేందుకు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహిస్తున్న విజయీభవ యాత్రను విజయవంతం చేయాలని వైసిపి నాయకులు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఆత్మకూరులోని ఎంఎల్ఎ మేకపాటి క్యాంపు కార్యాలయంలో పట్టణ వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహిస్తున్న విజయీభవ యాత్ర 23న ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో చేపట్టనున్నట్లు వివరించారు. ఉదయం 10 గంటలకు నరసాపుం, మధ్యాహ్నం 12 గంటలకు శాంతినగరం, మధ్యాహ్నం 3.30 గంటలకు వెంకట్రావుపల్లి, సాయంత్రం 6 గంటలకు జాలయ్యనగరం, సాయంత్రం 7గంటలకు ముస్తాపురంలలో కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కూనం సుధాకర్ రెడ్డి, జెసీయస్ కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ కెవి శ్రావణ్‌కుమార్, కౌన్సిలర్లు మొలబంటి రాజశేఖర్, దగుమాట శివకోటారెడ్డి, నాయకులు నోటి వినయ్ కుమార్, ఆంద్రా సుబ్బారెడ్డి, యానాదిరెడ్డి, నరేంద్రరెడ్డి, బ్రహ్మనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పంపింగ్ హౌస్ పరిశీలన

ప్రజాశక్తి-సంగం : సంగం బ్యారేజీ వద్ద మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన వాటర్ పంపింగ్ హౌస్‌ను నెల్లూరు నగర మేయర్ స్రవంతి జయవర్ధన్, కార్పొరేటర్లు బొబ్బల శ్రీనివాసులు యాదవ్, విజయలక్ష్మి సందర్శించారు. పంపింగ్ హౌస్‌లో వాటర్ మేనేజ్‌మెంట్ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న నెల్లూరు నగర మేయర్ స్రవంతి

లాగ్‌బుక్ మెయింటినెన్స్, మోటార్ల పనితీరు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పంపింగ్ హౌస్‌లో తలెత్తిన చిన్నచిన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని నెల్లూరు నగరపాలక సంస్థలో తాగునీటి సమస్య లేకుండా ముందస్తు జాగ్రతలు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేసవిలో నెల్లూరు ప్రజలకు తాగునీటి సమస్య రానివ్వమని, ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. నెల్లూరు ఎంపి, రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాలతో ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, పబ్లిక్ హెల్త్ అధికారులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌పై అవగాహన అసవరం

ప్రజాశక్తి-కావలి : సత్వర న్యాయం కోసం లోక్ అదాలత్ సేవలు వినియోగించుకోవాలని కావలి లోక్ ఆదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ కోర్టుకు రాని కేసులు పెండింగ్ కేసులు ఖర్చు కాలయాపన లేకుండా అప్పీల్ లేని అంతిమ తీర్పును లోక్ అదాలత్‌లో ఇవ్వడం జరుగుతుందన్నారు. కావలి సబ్ కోర్టు ఆవరణలో న్యాయమూర్తుల ఆధ్వర్యంలో రాజీలు ద్వారా పరిష్కారం మార్గం దొరుకుతుందన్నారు. ఉచిత న్యాయ సలహాలు న్యాయ సహాయము నిరుపేదలకు అందజేస్తారని తెలిపారు. సత్వర న్యాయం కోసం కక్షిదారులు నిరుపేదలు లకోఅదాలత్‌ను వినియోగించుకోవాలని కోరారు.

నేడు కృష్ణంపల్లిలో సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని కృష్ణంపల్లి నూతన సచివాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ ముట్టుకొండ నారాయణమ్మ తిరుపతి రెడ్డి, అక్కి ప్రమీల రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి శనివారం వారు సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9ది గంటలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రారంభిస్తారని వారు తెలిపారు. ఈ సందర్భంగా జెడిపిటిసి, ఎంపిపి, ఎంపిటిసిలు, సర్పంచులు, సర్వసభ్య, జిల్లా, మండల నాయకులు పాల్గొనాలని వారు కోరారు. వైసిపి అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

రోడ్డు భద్రత ప్రతిఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : వాహనచోదకులు రోడ్లపై ప్రయాణించే సమయంలో ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని రోడ్డు భద్రత ప్రతిఒక్కరి బాధ్యత అని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శనివారం నెల్లూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల పోస్టర్‌ను ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ వాహనచోదకులు వాహనాలను నడిపే సమయంలో తమ కుటుంబాలను ఎప్పుడూ గుర్తుంచుకోవాలన్నారు. రహదారి భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. రవాణా శాఖ అధికారులు 20వ తేదీ నుండి ఫిబ్రవరి 19వ తేదీ వరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తారని, అధికారుల సూచనలు ప్రతిఒక్కరూ పాటించి జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఆయనవెంట కూనం సుధాకర్ రెడ్డి, ఆత్మకూరు రవాణా అధికారి తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శులతో ఎంపిడిఒ సమీక్ష

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని 12 సచివాలయాల పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో శనివారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఎంపిడిఒ డి.ఈశ్వరమ్మ, ఇఒపిఆర్‌డి మల్లికార్జున సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ కులగణన సర్వే సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. 27న గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల గ్రామసభ నిర్వహించాలన్నారు. ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేసి ఈకెవైసి పూర్తి చేయాలని ఆదేశించారు.

సూరా శ్రీనివాసులరెడ్డి అరెస్టు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : వవ్వేరు కోఆపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్మన్ సూరా శ్రీనివాసులు రెడ్డిని నెల్లూరులోని ఆయన నివాసంలో ఉండగా బుచ్చి పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. వివరాల మేరకు.. లేట్ నైట్లు మద్యం అమ్ముతున్నారనే వదంతులు రావడంతో శుక్రవారం రాత్రి బార్‌పై పోలీసులు రైడ్ చేశారు. ఇద్దరినీ రిమాండ్‌కు తరలించగా యజమాని సూరా శ్రీనివాసులు రెడ్డిని అరెస్ట్ చేసి బుచ్చి స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై రాజకీయ కుట్రలు కూడా దాగినున్నాయని వస్తున్న ఆరోపణలు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

అంగన్‌వాడీల రాస్తారోకో

రాస్తారోకో చేపడుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ప్రజాశక్తి-కావలిరూరల్

అంగన్‌వాడీల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె 40వ రోజులో భాగంగా శనివారం అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు సిఐటియు ఆధ్వర్యంలో ఆర్‌డిఒ కార్యాలయం నుండి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. అంగన్‌వాడీల రాస్తారోకో సందర్భంగా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని అంగన్‌వాడీలు వాళ్ల డిమాండ్ల పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక సమ్మె 40 రోజులకు చేరిందన్నారు. అయినా ప్రభుత్వం వారి డిమాండ్లను పరిష్కరించడంలో విఫలమవుతుందని తెలియజేశారు. అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోగా వీరిపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టం ప్రయోగించి ఉద్యోగాలు తీసేస్తామని నోటీసులు ఇవ్వడం, సమ్మె విరమించి అంగన్‌వాడీ సెంటర్లు తెరవాలని అధికార పార్టీ నాయకులు అధికారులు తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం మాత్రం అంగన్‌వాడీ వర్కర్లపై మరీ దారుణంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి వారికి ఇచ్చిన హామీని అమలు చేయమని అంగన్‌వాడీ వర్కర్లు అడుగుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చెప్పిన మాట కూడా అమలు చేయకుండా సుమారు ఐదు సంవత్సరాలుగా వారి సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరించినందున వారు నిరవధిక సమ్మెకు దిగారని ఈ బాధ్యత ప్రభుత్వానిదే అని తెలియజేశారు. రాజన్న పాలన.. నవరత్నాల పాలన.. అని ప్రజలకు చెబుతూ, ఇచ్చిన వాగ్దానాలు తుంగలో తొక్కి మొండిగా పరిపాలిస్తున్నారన్నారు. ఇది సరైన విధానం కాదని ప్రజలు ఉద్యోగులు కార్మికుల సమస్యలను ప్రభుత్వాలే పరిష్కరించాలన్నారు. ప్రస్తుత పరిపాలన ఇందుకు భిన్నంగా కనపడుతుందని శాంతియుతంగా పోరాటం చేస్తున్న అంగన్‌వాడీలను రకరకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా గత ప్రభుత్వంలో కార్మికులు జీతాలు పెంచమని పోరాటాలు చేస్తే ఇంత మొండిగా వ్యవహరించ లేదన్నారు. ఇప్పటికైనా అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లన్నింటినీ వెంటనే పరిష్కరించాలని సిపిఎం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. అంగన్‌వాడీ వర్కర్లు చేస్తున్న పోరాటానికి సిపిఎం పూర్తి మద్దతునిస్తుందని, వారికి న్యాయం జరిగేంత వరకూ ఈ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి మధుసూదన్ రావు, పి తిరుపాలు, పాటి భాస్కర్, తుమ్మల వెంకయ్య, సిఐటియు నాయకులు వై కృష్ణమోహన్, టి మాల్యాద్రి, ఎస్ఎఫ్ఐ నాయకులు ఉదయ్ కుమార్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు విజయలత, రఘురావమ్మ, సుభాషిని, రమాదేవి, సౌజన్య, కళావతి, హిమబిందు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, సిఐటియు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి
- రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలివెంగయ్య

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరు ప్రాజెక్టులో అంగన్‌వాడీలు సమస్యల పరిష్కారం కోసం గత 40రోజుల నుండి చేపడుతున్న సమ్మె శిబిరానికి శనివారం రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు చాలీచాలనీ వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వారేమీ గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలనే అమలు చేయాలని అడుగుతున్నారన్నారు. వారి న్యాయమైన కోరికలను పరిష్కరించకుండా ప్రభుత్వ మొండి వైఖరితో వ్యవహరించడం దుర్మార్గమన్నారు. దాదాపు లక్షాపదివేల మంది రాష్ట్రవ్యాప్తంగా మహిళలు 40 రోజుల నుండి వీధుల్లో ఉన్నా వారిపై సానుకూలంగా వ్యవహరించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధపడతామని తెలియజేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కె.పెంచల నరసయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కేంద్రంలో శాంతియుతంగా ర్యాలీ చేస్తున్న కార్మిక సంఘాల, ప్రజాసంఘాల నాయకులను అరెస్టులు చేయడం దుర్మార్గమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుండా, ఇదే పద్ధతిలో వ్యవహరిస్తే ఉద్యమం మరింత తీవ్రతరం అవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు తిరుమలయ్య, భాస్కర్ రెడ్డి, కామాక్షయ్య, జెవివి నాయకులు కృష్ణారెడ్డి, అంగన్‌వాడీ నాయకులు శారద, మమత, శ్రీదేవి, పావని, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల డిమాండ్లను నెరవేర్చాలి
- కావలి ఉమెన్స్ ఫోర్స్

ప్రజాశక్తి-కావలి : 11 డిమాండ్లతో డిసెంబర్ 12 తేదీ సమ్మె నోటీస్ ఇచ్చి, పలురూపాల్లో నిరసనలు తెలుపుతూ సమ్మెకు దిగిన అంగన్‌వాడీ వర్కర్లు హెల్పర్లు నిరవధిక సమ్మె చేస్తున్నా ముఖ్యమంత్రి పట్టించుకోకపోవడం శోచనీయమని కావలి ఉమెన్స్ ఫోర్స్ కన్వీనర్ చాకలకొండ శారద ప్రకటనలో ఖండించారు. పది డిమాండ్లను అంగీకరించామని, అంగన్‌వాడీలు కోరినట్లు నెల జీతాన్ని రూ.26వేలకు పెంచలేమని, జూన్ తర్వాత ఆలోచిస్తామని ఇద్దరికీ మధ్య విఫలమైన చర్చల్లో ప్రభుత్వం చెబుతోందన్నారు. ఒకసారి పదిలక్షల పదివేల మంది సమ్మెలోకి దిగి అర్ధాంతరంగా ఆపేస్తే మళ్లీ ఆందోళనకు సిద్ధపడటం అసాధ్యమన్నారు. వారిపై ఎస్మా ప్రయోగించి బెదిరించడం అప్రజాస్వామికమన్నారు. వెంటనే ప్రభుత్వం అంగన్‌వాడీల డిమాండ్లన్నీ నెరవేర్చి, సమ్మెను ఆపేలా చేయాలని కోరారు.

అంగన్‌వాడీల మానవహారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : గత 40 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న నేపథ్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు శనివారం మున్సిపల్ పరిధిలోని సోమశిల రోడ్డు సెంటర్‌లో భారీ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆత్మకూరు ఆర్‌టిసి డిపో నుండి సోమశిల రోడ్డు సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు. సుమారు అరగంటసేపు భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నామని అంగన్‌వాడీలు పేర్కొన్నారు. తమ సమస్యలు పరిష్కరించేంత వరకూ తమ పోరు ఆగదని ఎన్ని బెదిరింపులు బెదిరించినా సమ్మె ఆగదని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్‌రాజు, సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, విశ్రాంతి ఉపాధ్యాయులు లక్కు కృష్ణప్రసాద్, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ సంధాని, సిపిఎం సీనియర్ నాయకులు ఎం.నాగేంద్ర, ఆళ్ల హజరత్తయ్య, కళాకారుడు గద్దర్ బాబు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ పి.రాధమ్మ, సెక్టార్ లీడర్లు రమణమ్మ, జమీల, విజయమ్మ, శ్రీదేవి, తదితరులున్నారు.

సిపిఎం నేత మృతి

ప్రజాశక్తి-దగదర్తి

కర్రా పోలయ్య (ఫైల్)

మండలంలోని అనంత వరం పంచాయతీ లయన్స్ నగర్ కాలనీకి చెందిన సిపిఎం మండల కార్యదర్శి కర్రా పోలయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి చెన్నయ్‌లోని అపోలో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఆయన శనివారం మృతి చెందారు. 978లో అనంతవరం శాఖ ఏర్పడిన శాఖలో ఆయన సభ్యుడిగా చేరారు. సిపిఎం పార్టీకి ఆయన అనేక సేవలు చేశారు. నాటకమండలి సభ్యులుగా, మండల సిఐటియు కార్యదర్శిగా, మండల సిపిఎం బాధ్యులుగా, ఇటీవల నిర్మించిన జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రం నిర్మాణానికి కీలక బాధ్యతలు చేపట్టారు. అనేక పదవులను అధిరోహించారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని నాయకులు పేర్కొంటున్నారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడున్నారు. పోలయ్య అంత్యక్రియలు ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు లయన్స్ నగర్‌లోని ఆయన స్వగృహంలో నిర్వహిస్తారని పార్టీ నాయకులు తెలియజేశారు.

22న అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఆత్మకూరు ఆర్‌డిఒ కార్యాలయంలో 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు జరుగునని ఉదయగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా పోస్టులకు దరకస్తులు చేసుకొన్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు సిడిపిఒ పచ్చవ లావణ్య శనివారం తెలిపారు. ఉదయగిరి మండలంలోని గుడినరవ వర్కర్ జి.చెర్లోపల్లి, ఉదయగిరి హెచ్ఆర్ హెల్పర్ సీతారామపురం మండలంలోని గంధంవారిపల్లి వర్కర్ బసినేనిపల్లి మెయిన్ హెల్పర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో నెలకొన్న ఖాళీలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ సోమవారం జరిగే ఇంటర్వ్యూలకు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లతో విధిగా హాజరు కావాలని ఆమె కోరారు.

అబ్దుల్ సాహెబ్‌కు నివాళులు

ప్రజాశక్తి-కావలి

పట్టణంలోని కసాయి వీధికి చెందిన టిడిపి నాయకులు, మాజీ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ సర్దార్ కిర్మనీ తండ్రి ఆర్‌టిసి విశ్రాంత ఉద్యోగి అబ్దుల్ వాహబ్ సాహెబ్ (85) శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి టిడిపి నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి అబ్దుల్ వాహబ్ సాహెబ్ నివాసానికి వెళ్లి భౌతిక ఖాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పేదల ఆరోగ్యానికి సిఎం పెద్దపీట

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడడి నాయకత్వంలో ప్రతి పేదవాడి ఆరోగ్యానికి ఆరోగ్యశ్రీ ద్వారా పెద్దపీట వేస్తున్నారని, ఆరోగ్యశ్రీ పథకం వర్తించని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి అందచేస్తూ వారిని అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శనివారం నెల్లూరు మేకపాటి క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గానికి సంబంధించి ముగ్గురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.2.38లక్షల చెక్కులను ఆయన అందజేశారు. అనంతరం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని, ప్రతి ఇంటికి వైద్యం అందిస్తున్నారని తెలిపారు. అయినప్పటికీ బయట రాష్ట్రల్లో వైద్యం చేయించుకున్న వారికి, ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వైద్యానికి సంబంధించి బాధితులు ఏ విధంగా నష్టపోకుండా ముఖ్యమంత్రి సహాయనిధిని అందజేస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని ఎఎస్‌పేట మండలం కావలియడవల్లి గ్రామానికి చెందిన బండా వెంకటేశ్వర్లకు రూ.33వేలు, మర్రిపాడు మండలం చిన్నమాచదూరుకు చెందిన బొరెడ్డి లక్ష్మమ్మకు రూ.75వేలు, చేజర్ల మండలం నాగులవెలటూరుకు చెందిన కొరకూటి నారాయణకు మంజూరైన రూ.1.30లక్షల సిఎం సహాయనిధి చెక్కులను ఆయన అందజేశారు.

చెక్కులు అందజేస్తున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

ప్రశ్నాపత్రాలను పాఠశాలలకు చేర్చాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : జనవరి 23వ తేదీ నుండి నిర్మాణాత్మక మూల్యాంకనం 3 ఫార్మేటివ్ అసైన్‌మెంట్ ఎఫ్ఎ3 పరీక్షల నేపథ్యంలో ఉదయగిరి ఎంఇఒ-1 షేక్.మస్తాన్ వలీ పర్యవేక్షణలో క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్స్ సిఆర్ఎంటిలు క్వశ్చన్ పేపర్ బండిల్స్, ఒఎంఆర్ షీట్స్ బండిల్స్‌ను పరీక్షలరోజు పాఠశాలల చేర్చాలన్నారు. ఈ క్వశ్చన్ పేపర్ బండిల్స్, ఒఎంఆర్ షీట్స్ బండిల్స్‌ను గ్రేడింగ్ ప్యాకింగ్ చేసి ఎంఇఒ కార్యాలయంలో భద్రపరుస్తామన్నారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ జనవరి 22వ తేదీ సోమవారం ప్రతిఒక్క సిఆర్‌టిఎంలు తమతమ పాఠశాలల సముదాయాలకు జాగ్రత్తగా క్వశ్చన్ పేపర్స్ ఒఎంఆర్ షీట్స్ తీసుకెళ్లి పాఠశాలల సముదాయ చైర్మన్ అయిన ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయు లకు అప్పగించాలని తెలియజేశారు. ఉదయగిరి మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమతమ పాఠశాలల సముదాయాల నుండి జనవరి 23వ తేదీ నుండి జరిగే ఎఫ్ఎ3 పరీక్షలకు సంబంధించి ఏ రోజు పరీక్షకు ఆరోజు పాఠశాలల సముదాల నుండి ప్రశ్నపత్రాలు తీసుకువెళ్లాలని సూచించారు.

మాట్లాడుతున్న ఎంఇఒ మస్తాన్‌వలీ

అంగన్‌వాడీలపై పోలీసుల దురుసుప్రవర్తన

ప్రజాశక్తి-నెల్లూరు

అంగన్‌వాడీలకు ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన హామీలు అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న రిలే నిరసన దీక్షలు 40 రోజులకు చేరుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చర్చల పేరుతో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులను పలుమార్లు ఆహ్వానించినప్పటికీ సమస్య పరిష్కారానికి మంత్రులు చొరవచూపకుండా మొండి వైఖరి అవలంభించారు. చర్చలు వైఫల్యమైన ప్రతీసారి రాష్ట్రంలో ఏదోక ప్రాంతంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఆందోళన చెందుతూ మృతి చెందుతున్నారు. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు విజయవాడలో నిరవదిక దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా కార్మిక, ప్రజాసంఘాలు సంయుక్తంగా జిల్లా కేంద్రాలల్లో రాస్తారోకో కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ పిలుపులో భాగంగా జిల్లాలో చేపట్టిన రాస్తారోకో కార్యక్రమంలో పోలీసులు అత్యుత్సాహం చూపించారు. సిఐటియు, అంగన్‌వాడీ కార్యకర్తలపై విచక్షణారహితంగా, దురుసుగా వ్యవహరించడంతో ఉద్రిక్తత నెలకొన్నది. పోలీసులు తమ ఇష్టానుసారంగా వ్యవహరించడంతో పలువురు అంగన్‌వాడీలకు రక్తగాయాలయ్యాయి. సిఐటియు నాయకులు సొమ్మసిల్లి పడిపోయారు. అంగన్‌వాడీ మహిళా కార్యకర్తలను అడ్డుకొనేందుకు మహిళా పోలీసుల సహాయం తీసుకోవాలన్న కనీస ఆలోచన జిల్లా పోలీసు యంత్రాంగం చేయకపోవడం పలు విమర్శలకు దారి తీస్తుంది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయనున్న తరుణంలో పోలీసులు నగరంలో వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ తనిఖీలల్లో భాగంగా అక్రమంగా గంజాయిని కారులో తరలిస్తున్న నలుగురు ముఠా సభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పలు ప్రాంతాల్లో ఎటువంటి ఆధారాలు లేకుండా నగదు తీసుకెళ్తున్న వాహనాలను గుర్తించి పోలీసులు నగదు, వాహనాలను సీజ్ చేస్తున్నారు. నగరంలో టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి కార్యక్రమాలను టిడిపి శ్రేణులు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాయి. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని వైసిపిని ఇంటి బాట పట్టించాలంటూ ఆయా పార్టీల నాయకులు వేగంగా నగర, రూరల్ నియోజకవర్గాల్లో తమదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. విజయవాడలో పిసిసి అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల బాధ్యతలు స్వీకరించే కార్యక్రమానికి జిల్లా నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని జిల్లా అధ్యక్షులు పిలుపునిచ్చారు. ఈ బాధ్యతల స్వీకరణ కార్యక్రామానికి జిల్లా నుంచి ఎక్కువ మందిని తరలించి తమసత్తా చాటుకోవాలని నాయకులు శ్రమిస్తున్నారు.

వీ క్ష ణం

కులగణన వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలో నిర్వహిస్తున్న క్యాస్ట్ సర్వే అన్ని సచివాలయాల పరిధిలో అందరూ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ అన్నారు. శనివారం మండలంలోని బట్టేపాడు సచివాలయ పరిధిలో జరుగుతున్న క్యాస్ట్ సర్వేను ఎంపిడిఒ పరిశీలించారు. వాలంటీర్ యాప్ లో అన్ని అంశాలు సులభంగా పూర్తి చేయగలిగే విధంగానే ఉన్నాయి కాబట్టి అందరూ నిర్ణీత సమయంలోగా సర్వే పూర్తి చేయాలని సూచించారు. మండలంలో మొత్తం 11332 కుటుంబాలకు గానూ ఇప్పటివరకు 1664 కుటుంబాల సర్వే పూర్తయిందని, మిగిలిన కుటుంబాలు 28వ తేదీ లోపల పూర్తి చేయాలని తెలియజేశారు. ఎంపిడిఒవెంట పంచాయతీ కార్యదర్శి, నరసింహులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కులగణన చేస్తున్న సిబ్బంది

కావలి పురపాలక సంఘం

ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.618/2023/ఇ1 **తేది: 20-01-2024**

కావలి పురపాలక సంఘము - ఇంజనీరింగ్ విభాగము - గడప గడపకు మన ప్రభుత్వం నిధుల నుండి **రూ.108.45 లక్షలతో టెండరు నెం.149** నుండి **163, 177** నుండి **186** మరియు **198** నుండి **200** వరకు **'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ఆన్ లైన్ టెండర్లు** కోరబడుచున్నవి.

- బిడ్ స్వీకరించుటకు చివరి తేది మరియు సమయం **23-01-2024. సా.గం. 5.00.ల** వరకు
- ప్రైజ్ బిడ్ తెరవబడు తేదీ మరియు సమయం **24-01-2024. ఉ.గం. 10.00.ల** వరకు.

మిగతా వివరములు **www.apeprocurement.gov.in**.నందు సంప్రదించవలెను.
సంప్రదించవలసిన సెల్ నెం.**94946 98929.**

సం/- **కమీషనరు**
కావలి పురపాలక సంఘం

Before The Honourable Deputy Registrar Of Chits / Arbitrator at Nellore
(Application for reference of a Dispute to Arbitration)
Dispute No. 29 of 2023

M/s. Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt., Ltd., Nellore, Rep.by its Manager/Foreman ... Disputant
Versus
Shaik. Zuber
and Others ... Opponents

Notice

To,
Opp-1. **Shaik Zuber,** S/o **Sk.Bhasheer,** R/o. D.No.21-5-38, Kamati Street, Chinna Bazar, Nellore-524001.
Opp-3.**Shaik. Gafar,** S/o **Sk.Mahaboob Basha,** R/o. D.No.20-5-9, Virat Nagar, Old Bypass Road, Nellore-524001.
Opp-4.**Donthireddy Srinivasulu Reddy,** S/o **D.Koti Reddy,** R/o. D.No.5-523, 6th cross road, santhi nagar, podhalakur road, Nellore-524002.
Opp-5. **Shaik. Basheer,** S/o **Sk. Chingheesha,** R/o. D.No.21-5-38, Kamati Street, Chinna Bazar,Nellore-524001.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్,నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024**దికి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైనతెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామా ధమరేశ్వర్, బి.ఎ., బి.ఎల్.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The Honourable Deputy Registrar Of Chits / Arbitrator at Nellore
(Application for reference of a Dispute to Arbitration)
Dispute No. 32 of 2023

M/s. Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt., Ltd., Nellore, Rep.by its Manager/Foreman ... Disputant
Versus
Vema. Rajani Kumar
and Others ... Opponents

Notice

To,
Opp-1.**Vema Rajani Kumar,** S/o **V.Hazarathaiah,** R/o. D.No.5-3-261, Chennuri vari Street, Sali Street, Stonehousepet, Nellore-524002.
Opp-3.**Kailasakota. Ravi Kumar,** S/o **Prabhakar Rao,** R/o. D.No.25-2-1077, Revenue Colony, A.M.Reddy Honda Showroom, A.K. Nagar, Nellore-524004.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్,నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024**దికి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైనతెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామా ధమరేశ్వర్, బి.ఎ., బి.ఎల్.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The Ist Addl. Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 276 / 2023

1. **Shek** alias **Shik** alias **Shaik Shakila** and another - Claimants
Versus
1. **Tadakaluru Veera Brahmam** and 3 others - Respondents

Notice

To,
R1.Tadakaluru Veera Brahmam, S/o **Tirupalu,** Driver of Hire RTC Bus Bearing No. AP-26-TE-3969, R/o Settipalli Village, Kondapuram Mandal, SPSR Nellore Dist.
R2. Guntupalli Sambasiva Rao, S/o **Subba Rao,** Owner of Hire RTC Bus Bearing No. AP-26-TE-3969, R/o D.No. 24-6-808, Ram Nagar, Dargamitta, Nellore Rural, Nellore, SPSR Nellore Dist.

పై నెంబరున క్లయిమెంట్స్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే31-01-2024**ది కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎ.వి.ఎస్.రవీంద్ర కుమార్, బి.ఎ., బి.ఎల్.,
క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The Honourable Deputy Registrar Of Chits / Arbitrator at Nellore
(Application for reference of a Dispute to Arbitration)
Dispute No. 30 of 2023

M/s. Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt., Ltd., Nellore, Rep.by its Manager/Foreman ... Disputant
Versus
Sk. Gafar
and Others ... Opponents

Notice

To,
Opp-1. **Sk. Gafar,** S/o **Sk.Mahaboob Basha,** R/o. D.No.20-179-4, Old Hospital Road, Near Sarath School, Walkers Road, Nellore-524001.
Opp-2.**Sd.Niyaz,** S/o **Sd.Khaja Mohiddin,** R/o. D.No.20-4-618, Meclains Road, Kotamitta, Nellore-524001.
Opp-4.**Sk. Shafiya,** W/o **Sk. Gafar,** R/o. D.No. 20-1-79/4, Old Hospital Road, Near Sarath School, Walkers Road, Nellore-524001.
Opp-5.**Sd. Nouziya,** W/o **Sd.Niyaz,** R/o. D.No.20-4-618,Meclains Road, Kotamitta,Nellore-524001.
Opp-6.**Md.Khalid Ahamed,** S/o **Md. Abdul Rasheed,** R/o. D.No.21-2-29, Yahayali Street, Jhanda Street, Nellore-524001.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్,నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024**దికి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైనతెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామా ధమరేశ్వర్, బి.ఎ., బి.ఎల్.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The Honourable Deputy Registrar Of Chits / Arbitrator at Nellore
(Application for reference of a Dispute to Arbitration)
Dispute No. 28 of 2023

M/s. Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt., Ltd., Nellore, Rep.by its Manager/Foreman ... Disputant
Versus
Donthireddy. Srinivasulu Reddy
and Others ... Opponents

Notice

To,
Opp-1.**Donthireddy Srinivasulu Reddy,** S/o **D.Koti Reddy,** R/o. D.No.5-523, 6th Cross Road, Santhi Nagar, Dycuss Road, Podhalakur Road, Nellore Town, SPSR Nellore Dist.
Opp-2. **Shaik Gafar,** S/o **Shaik Mahaboob Basha,** R/o. D.No.20-5-9, Virat Nagar, Near Old Bypass Road, Nellore.
Opp-3.**Donthireddy Padmamma,** W/o **Srinivasulu Reddy,** R/o. D.No.25-523, 6th Cross Road, Santhi Nagar, Podhalakur Road, Nellore.
Opp-4.**Donthireddy Adi Lakshmi,** W/o **Koti Reddy,** R/o. D.No.5-523, 6th Street, Santhi Nagar, Podhalakur Road, Nellore.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్,నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024**దికి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైనతెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామా ధమరేశ్వర్, బి.ఎ., బి.ఎల్.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The Honourable Deputy Registrar Of Chits / Arbitrator at Nellore
(Application for reference of a Dispute to Arbitration)
Dispute No. 115 of 2023

M/s. Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt., Ltd., Nellore, Rep.by its Manager/Foreman ... Disputant
Versus
Kintala Radha Rani
and Others ... Opponents

Notice

To,
Opp-1.**Kintala Radha Rani,** D/o **K.Dharma Rao,** Working as Gate Keepar, Government of Indian East Coast Railway, Kaviti Agraharam Village, Palasa Mandal, Srikakulam Dist-532220. residing at H.No.1-56, Chinna Veedhi, Garuda Khandi Village, Palasa Mandal, Srikakulam Dist-532220.
Opp-4.**Kandlagunta Sreedhar,** S/o **Venkata Subba Reddy,** Residing at D.No.16-12-243, 2nd Line, Harnadhapuram, Near Naga Sai Baba Temple, SPSR Nellore-524003.
Opp-5.**Sanampudi Kamala,** W/o **S. Dhanunjaya Reddy,** Residing at Flat No.505, Karthik Paradise, Spinning Mill, Vedayapalem, SPSR Nellore-524004.
Opp-6.**Kanithi Venugopal Rao,** S/o **K. Narasimha Murthy,** Residing at D.No.16-15-1070, Pinakini Avenue, Opp: Appolo Hospital, Muthukur Road, SPSR Nellore-524002.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్,నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024**దికి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైనతెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామా ధమరేశ్వర్, బి.ఎ., బి.ఎల్.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు గిరిధర్ రెడ్డి

బిసిల అభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్:
బిసిల అభివృద్ధే ధ్యేయమని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కార్యాలయంలో రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచనల మేరకు జయహో బి. సి. కార్యక్రమం నిర్వహించిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.నెల్లూరు నగర నడిబొడ్డున బి.సి. సోదరులకు బి.సి. భవన్ కావాలని ఆకాంక్షించిన వ్యక్తి రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివద్ధి సంక్షేమం కావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలి. మళ్ళీ నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. 9 ఏళ్లగా నిరంతరం ప్రజల మధ్యలో ఉన్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో బి.సి. సోదరులు అందరూ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అండగా ఉండి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆఫ్కాఫ్ మాజీ చైర్మన్, నెల్లూరు పార్లమెంటరీ జయహో బి.సి. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కొండూరు పోలిశెట్టి కోరారు.కార్యక్రమంలో జెన్ని రమణయ్య, జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, నెల్లూరు మురళి, కంటే సాయి బాబా, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కావలి రూరల్
కావలి మండల పరిధిలోని నేషనల్ హైవే మహేంద్ర లేఅవుట్ సమీపంలో కారు టైరు పంక్చరై అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బెంచింగ్ రాళ్లను గుద్దుకొని వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. కావలి రూరల్ పోలీసుల వివరాలు మేరకు.. ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం, నందనవనం గ్రామానికి చెందిన శ్రీనివాస్ (39), లండన్‌లో సాఫ్ట్‌వేర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు.

బెంగుళూరులోని ఆయన భార్య పిల్లలను చూసి సొంతూరు వెళ్లే క్రమంలో ఉదయం 6.20 గంటల సమయంలో కారు పంక్చరై కంట్రోల్ చేసుకోలేక రోడ్డు పక్కన ఉన్న పెంచింగ్ రాళ్లను గుద్దుకుని, తర్వాత చెట్టుకు గుద్దుకుని కారు తిరగబడింది. దీంతో బలమైన దెబ్బలు తగిలి అక్కడికక్కడే మృతిచెందినట్లు మృతుడి బంధువులు రిపోర్ట్ ఇచ్చారు. రూరల్ ఎస్ఐ సుమన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి-వరికుంటపాడు
మండలంలోని తోటలచెరువు పల్లిలో మాజీ ఎంఎల్ఎ టిడిపి ఇన్‌ఛార్జి బొల్లినేని వెంకట రామారావు ఆధ్వర్యంలో ఆదివారం బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ ప్రజా దీవెన యాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు తెలిపారు. కార్యక్రమానికి క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులు, కార్యకర్తలు తప్పక పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సంక్షేమ పథకాలు అందించాలి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ
"వికసిత భారత సంకల్పం యాత్ర" కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను, అర్హులందరికీ వర్తింపజేయాలని నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు పేర్కొన్నారు. స్థానిక బ్రహ్మానందపురం లోని అంబేద్కర్ నగర్, గ్రాండ్ ట్రంక్ రోడ్, గాంధీ బొమ్మ సమీపంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై ప్రచార వాహనం, శిబిరాల ద్వారా అవగాహనా క్యాంపులను శనివారం నిర్వహించారు. క్యాంపులలో కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం, అవగాహన, అర్హులైన వారికి రిజిస్ట్రేషన్, ఆధార్ అప్డేట్, పి.ఎం స్వనిధి పథకం, ముద్ర లోన్, బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉన్న రుణ సదుపాయాలు తదితర అంశాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించామని తెలిపారు. కేంద్ర సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులు తమ వ్యక్తిగత అనుభవాలను క్యాంపుల ద్వారా పంచుకున్నారని వెల్లడించారు. స్వాగత కమిటీ, ఉత్సవ కమిటీ, కల్చరల్ కమిటీలను ఏర్పాటు చేసి ఆయా బందాల ఆధ్వర్యంలో ఈనెల 25 వ తేదీ వరకు నగర పాలక సంస్థ పరిధిలో 8 ప్రాంతాల్లో శిబిరాలను ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై పరిపూర్ణమైన అవగాహన కల్పించి, అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో వాకాటి నారాయణ రెడ్డి, మండ్ల. ఈశ్వరయ్య, ఆదినారాయణ, సురేంద్ర రెడ్డి, ఆంజనేయ రెడ్డి, శ్రీనివాసులు, రాధాకష్ణ గౌడ్, రవి శంకర్, అశోక్, రాజేశ్వరి, విజయశ్రీ, గడ్డం. విజయ కుమార్,సురేష్, వీరాస్వామి, యశ్వంత్ సింగ్, ప్రవీణ్, నగర పాలక సంస్థ సెక్రటరీ హేమావతి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న దృశ్యం

'చంద్రబాబును ప్రజలు నమ్మరు'

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్
చంద్రబాబు నాయుడు వెంకటగిరి సభలో మోసపూరిత మాటలు మాట్లాడి ఏదో విధంగా అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నారని నమ్మి ఓట్లు వేసే పరిస్థితి ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక డైకాస్‌రోడ్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ నెల్లూరు కోర్టులో పైలు దొంగతనం విషయంలో నాపై ఆరోపణలు ఇప్పించారని వాటిపై సిబిఐ విచారణకు సిద్ధంగా ఉన్నానన్నారు. నీవు చేసిన అవినీతి అక్రమాలపై సిబిఐ విచారణకు రాగలవా అని చంద్రబాబుకు సవాల్ విసిరారు. వ్యవసాయ రంగంలో నీ హయాంలో మా హయాంలో ఎంతమేరా రైతులకు మంచి జరిగిందో బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. నీవు రాష్ట్రానికి మంచి చేయాలనుకుంటే మీ రాజకీయ అనుభవాన్ని ఉపయోగించి 2014 నుంచి 2019 కాలంలో ఎందుకు చేయలేదని ఇప్పుడు మళ్లీ అధికారం ఇస్తే చేస్తానని ప్రజలను మభ్యపెట్టే మాటలు మాట్లాడటం చంద్రబాబుకి తగునని విమర్శించారు. వెంకటగిరిలో రా కదిలిరా కార్యక్రమంలో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై తనపై చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవాలని వీటిని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.

మాట్లాడుతున్న మంత్రి కాకాణి

జగన్ దెబ్బకు పరిశ్రమలు పరార్

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ
ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దెబ్బకి...వ్యాపారస్తులందరూ భయపడి పరిశ్రమలు పెట్టేందుకు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయారని దీంతో రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ విమర్శించారు. బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా... నెల్లూరు నగరం 46వ డివిజన్...గాంధీ బొమ్మ మెయిన్ రోడ్డు నుంచి ఏసీ సెంటర్ వరకు... టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి శనివారం ఆయన పర్యటించారు. అనంతరం పొంగూరు నారాయణ విలేకరులతో మాట్లాడుతూ ఎక్కడకెళ్లినా అనూహ్య స్పందన వస్తుందన్నారు. టీడీపీ హయాంలోనే అన్నీ రంగాలు అభివద్ధి జరిగాయని ప్రజలే తమకి గుర్తు చేయడం సంతోషకరమన్నారు. దుమ్ము లేని నెల్లూరు సిటీ చేసేందుకు ఎన్టీఎన్ రోడ్లను తీసుకువచ్చామని గుర్తు చేశారు. డెవలప్‌మెంట్ అయిన కంట్రీలంతా ఎన్టీఎన్ రోడ్లు ఉం టా యని..అందుకనే అక్కడ డెస్ట్ ఉండదన్నారు. ఎప్పుడైతే డెస్ట్ ఉండదో...అప్పుడే ఆరోగ్య పరిస్థితులు మెరుగుపడుతాయన్నారు. అదే విధంగా అండర్ గ్రౌండ్ సిస్టమ్ ఉంటే...దోమలు ఉండవన్నారు.స్వచ్ఛమైన నీరు తాగితేనే...ప్రజలకి ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవన్నారు. అందుకనే.. సంగం బ్యారేజీ నుంచి పైపులైన్ వేసి...మంచినీటిని తీసుకురావడం జరిగిందన్నారు. ఇలా అప్పుడు మేము చేసిన పనులన్నింటిని మాకు ఇప్పుడు ప్రజలే గుర్తు చేస్తుండడం...ఈ సారి మళ్లీ మీరు అధికారంలోకి రావాలని... మిగిలిన పది శాతం పనులు పూర్తి చేయాలని అంటుంటే...నా ఆనందానికి హద్దులేవన్నారు.కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ విజేత రెడ్డి, 46వ డివిజన్ అధ్యక్షుడు కోకు మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దశయ్య, యూనిట్ ఇన్‌ఛార్జ్ మణికుమార్, లోకేష్, వెంకటేష్, మణి శేఖర్, అఖిల్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి నారాయణ

లెనిన్ వర్ధంతి సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: లెనిన్ శత వర్ధంతి సభను జయప్రదం చేద్దామని భవన నిర్మాణ కార్మిక సంఘం నగర కార్యదర్శి కాయం శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా అధ్యక్షతన మండలం నరుకూరులో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ పిలుపు ఇచ్చారు. ఈరోజు కార్యక్రమానికి కాయం శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీ నెల్లూరు బాలాజీ నగర్ సిపిఎం కార్యాలయంలో నిర్వహిస్తున్న కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సభలో కార్మికులందరూ పాల్గొనాలని సూచించారు. కార్మిక ఉద్యమ మహోన్నత నేత లెనిన్ శత వర్ధంతి జయప్రదం చేయాలని లెనిన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కోరారు.లెనిన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పరశురామయ్య, ఉపాధ్యక్షులు వెంకట శేషయ్య, ముత్తుకూరు గేట్ ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్, అశోక్ అధిక సంఖ్యలో ఆటో కార్మికులు, రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్

సచివాలయాల్లో తనిఖీ

ప్రజాశక్తి- నెల్లూరు సిటీ
నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక ఆకుతోట, మాగుంట లే అవుట్, న్యూ మిలిటరీ కాలనీ -01 , కోనేటి మిట్ట వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్ మర్మత్ శనివారం తనిఖీ చేశారు. కులగణన కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన వారిని లబ్ధిదారులుగా చేర్చాలని సూచించారు.

అనంతరం సచివాలయాలలోని ఇన్స్పెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. సచివాలయాల్లో పెండింగులోని సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని సచివాలయాల కార్యదర్శులకు సూచించారు. ఎస్.డి.జి సర్వే, భూహక్కు సర్వే, ఎ.పి సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ శర్మద, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మేయర్ స్రవంతి

పరిశుభ్రమైన నీటిని అందించాలి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ
నగర వ్యాప్తంగా 31 ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకుల ద్వారా అందిస్తున్న మంచినీరు పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ పబ్లిక్ హెల్త్, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇటీవల వివిధ డివిజనుల లోని ప్రజలు మంచినీటి సమస్యను తెలిపారు. దీంతో పరిష్కరించేందుకు సంగం మండలం, మహమ్మదాపురంలోని మంచినీటి శుద్ధి కేంద్రాన్ని కార్పొరేటర్లు బొబ్బల శ్రీనివాస్, కువ్వాకుల విజయలక్ష్మి, అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు.

పెన్నానది నుంచి నీటిని సేకరిస్తున్న కేంద్రంలోని 122 ఎం.ఎల్.డి సామర్థ్యం గల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, ఇన్ టేక్ వెల్ ను పరిశీలించిన మేయర్ వివిధ విభాగాల పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీటి శుద్ధత ప్రమాణాలను వంద శాతం పాటించాలని, నగరానికి మంచినీటి సరఫరాలో ఏలాంటి అంతరాయం కలుగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి శుద్ధతకు అవసరమైన క్లోరినైజేషన్, ఇతర పద్ధతులను క్రమం తప్పకుండా పాటించాలన్నారు.నగర వ్యాప్తంగా వివిధ డివిజనుల్లో వాటర్ ట్యాంకులను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ, మంచినీటి సరఫరాలో ఏలాంటి అంతరాయం కలగకుండా పర్యవేక్షించా లన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, పబ్లిక్ హెల్త్ శాఖ డిఇ, ఇఇ, నగర పాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం సిఎస్ఇ సంపత్, ఇఇ సంజయ్, డిఇ.ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.